బంద్ ప్రశాంతం

కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌కు నిరసనగా రైతు ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పిలుపు మేరకు శుక్రవారం నిర్వహించిన జిల్లా బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్‌కు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

- స్వచ్ఛందంగా దుకాణాలను మూసేసిన వ్యాపారులు
- మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు


భిక్కనూరులో నిర్మానుష్యంగా ఉన్న గాంధీచౌక్ ప్రాంతం

రాజంపేట: మండల కేంద్రమైన రాజంపేటలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్‌కు మద్దతు తెలిపారు. బీజేపీ కామరెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి కాటిపల్లి వెంకటరమణారెడ్డిని పోలీసులు కామారెడ్డిలో అరెస్టు చేసి రాజంపేట పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఆయన్ను విడుదల చేయాలని బీజేపీ నాయకు ఆందోళన చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార పోలీస్ స్టేషన్‌కు వచ్చి రమణారెడ్డిని పరామర్శించారు. సాయంత్రం ఆయన్ను విడుదల చేశారు.

ఎల్లారెడ్డి: బంద్ సందర్భంగా రైతు ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులను ఎస్సై గణేష్ ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పూచీకత్తుపై విడుదల చేశారు. బంద్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

భిక్కనూరు: మాస్టర్ ప్లాన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వ్యాపార సముదాయాలు, హోటళ్లు, బ్యాంకులు మూసివేశారు. బంద్‌కు సహకరించిన వారందరికీ రైతు ఐక్య కార్యరణ కమిటీ ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,గనుగంటి నర్సింలు, రమేషరెడ్డి, రాజేందర్‌రెడ్డి శ్రీనివాస్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

దోమకొండ: మండల కేంద్రమైన దోమకొండలో బంద్ నిర్వహించారు. బంద్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతల రాజేష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కాశిరెడ్డి,రవి,విష్ణు, శ్రీనివాస్, రాజేందర్, సజ్జన్, శివ, కుమార్ తదితరులు ఉన్నారు.


మాచారెడ్డిలో బీజేపీ నాయకులు..


పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, రమణారెడ్డి


దోమకొండలో బీజేపీ నాయకులు..

మాచారెడ్డి: రైతు ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపులో మేరకు మాచారెడ్డిలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. బంద్‌కు బీజేపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకటరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట బాలరాజు, మండల అధ్యక్షుడు నరసింహ చారి, మండల ప్రధాన కార్యదర్శి బూస సురేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చారి ,జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, నర్సింలు, రవి ,మహేష్ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత..

మాస్టర్ ప్లాన్‌లో భూములు కోల్పోతాననే భయంతో రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు నరసయ్య డిమాండ్ చేశారు. పంటలు పండే భూమిని అన్యాయంగా లాక్కోవడం దారుణం అన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.


ఎల్లారెడ్డిలో మూసి ఉన్న దుకాణాలు

రైతుల గోడు వినకపోవడం దారుణం

భిక్కనూరు: మాస్టర్ ప్లాన్ విషయమై చర్చించేందుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడకపోవడం దారుణం అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఏనుగు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు స్వాగతం పలికేందుకు వచ్చి ఆయన మీడియాతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్ పేరిట రైతుల పంట పొలాలను దోచుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నారన్నారని ఆరోపించారు. భూములు కోల్పోతాననే ఆందోళన కారణంగా రైతు మృతి చెందడం బాధాకరమని మంత్రి కేటీఆర్ చెప్పడం కాకుండా రైతుల పట్ల నిజమైన ప్రేమ ఉంటే మాస్టర్ ప్లాన్‌ను వెనక్కి తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసుల నుంచి తప్పించుకొని కామారెడ్డికి మాజీ మంత్రి షబ్బీర్‌అలీ

బంద్‌కు మద్దతు తెలిపేందుకు హైదరాబాద్ నుంచి వస్తున్న కాంగ్రెస్‌కు చెందిన మాజీమంత్రి షబ్బీర్‌అలీ శుక్రవారం పోలీసుల కన్నుకప్పి కామారెడ్డికి చేరకున్నారు. భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు ఉన్న విషయం కాంగ్రెస్ నేతల ద్వారా తెలుసుకున్న ఆయన పెద్దమల్లారెడ్డి, కాచాపూర్ దోమకొండ ముత్యంపేట మీదుగా కామారెడ్డికి చేరుకున్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

మొక్కలను సంరక్షించాలి

కామారెడ్డి అర్బన్: మొక్కలకు ప్రతి శుక్రవారం నీళ్లు పోసి వాటికి ప్రాణం పోయాలని జెడ్పీ చైర్‌పర్సన్ డి.శోభ సూచించారు. శుక్రవారం కామారెడ్డి జెడ్పీ కార్యాలయ ఆవరణలోని మొక్కలకు నీళ్లు పోశారు. జెడ్పీ సీఈవో సాయాగౌడ్, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మజీద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఆర్‌డివో సాయన్న పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: మొక్కలను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీవో మలహరి సూచించారు. వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం మండలంలోని శాబ్దిపూర్, శాబ్దిపూర్ తండా, గూడెం గ్రామాల్లో పర్యటించి గూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న మొక్కలకు విద్యార్థులతో కలిసి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ నెలాఖరులోగా వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు.

దోమకొండ మండలంలో..

దోమకొండ: మండలంలోని అంచనూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వాటరింగ్ డే సందర్భంగా జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీవో తిరుపతిరెడ్డి, సర్పంచ్ మమత, ఉపసర్పంచ్ నరేష్, దోమకొండ ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలకు నీళ్లు పోస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శోభ

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని మల్లూర్ గ్రామంలో వాటరింగ్ డే సందర్భంగా సర్పంచ్ ఖాశీం సాబ్, వైస్ ఎంపీపీ మనోహర్ వన నర్సరీలో చెట్లకు నీళ్లు అందించారు. బీఆర్ఎస్ నాయకులు విఠల్‌రెడ్డి, రాములు, మౌలానా పాల్గొన్నారు.

పిట్లం: నాటిన ప్రతి మొక్కను రక్షించాలని ఎంపీడీవో వేంకటేశ్వర్‌లు సూచించారు. వాటర్ డే సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యలయంలో అధికారులు, నాయకులతో కలిసి మొక్కలకు నీళ్లు పోశారు. సర్పంచ్ నారాయణరెడ్డి, ఎంపీవో బ్రహ్మం, ఏపీవో శివకుమార్, బీఆర్ఎస్ విజయ్, జోన్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత ఏదీ?

బాన్సువాడ టౌన్: అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ స్కీం వర్కర్లు 40 ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్నా కనీస వేతనం అమలు చేయడం లేదని అన్నారు. అంగన్‌వాడీ టీచర్ల అధ్యక్షురాలు మహాదేవి, కార్యకర్తలు శివగంగా, విజయ, పల్లవి, అనసూయ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయ అధికారికి అంగన్‌వాడి కార్యకర్తలు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్ బిల్లులకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని కోరారు.


బాన్సువాడలో వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

క్యాలెండర్ ఆవిష్కరణ

కామారెడ్డి క్రైం: జిల్లా ఎంపీడీవోల అసోసియేషన్, జిల్లా వ్యవసాయ అధికారుల అసోసియేషన్ క్యాలెండర్, డైరీలను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, ఎంపీడీవోల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, లక్ష్మి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చెన్నారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ నారాయణ, ఎంపీడీవోలు అనంతరావు, బాలకిషన్ పాల్గొన్నారు.

కామారెడ్డి అర్బన్: ఎంపీడీవోల సంఘం క్యాలెండర్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ డి.శోభ ఆవిష్కరించారు. జెడ్పీ సీఈవో సాయాగౌడ్, మాచారెడ్డి, గాంధారి జెడ్పీటీసీలు రాంరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

బాన్సువాడ టౌన్: టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్లను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మచ్చేందర్, కమిషనర్ రమేష్ తదితరులు ఉన్నారు.


డైరీలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

టెక్నాలజీతో వ్యవసాయరంగం అభివృద్ధి

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే హన్మంత్ షిందే

బిచ్కుంద: కొత్త టెక్నాలజీతో వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి సాధిస్తోందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిందే పేర్కొన్నారు. పంటలకు మందు పిచికారి చేసేందుకు మండల మహిళా సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన డ్రోన్‌ను పెద్ద దేవాడలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వస్తున్న కొత్త టెక్నాలజీని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్నేషనల్ ఐటీ కంపెనీలకు అన్ని వసతులు కల్పిస్తుండడంతో ఎన్నో కంపెనీలు హైదరాబాద్ వస్తున్నాయని, దీంతో కొత్త టెక్నాలజీతో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు పడుతుండటం వల్ల యువకులకు ఉపాధి లభిస్తోందన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్నిరంగాలలో వారి పాత్ర ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యాపారం కోసం మహిళా సంఘాలకు కోట్ల రూపాయల రుణాలు అందిస్తోందని పేర్కొన్నారు. రుణాల సద్వినియోగంలో జిల్లాలో బిచ్కుంద మండల మహిళా సమాఖ్య రెండో స్థానంలో ఉందన్నారు. మహిళా సంఘాలు రూ. 6 లక్షలతో డ్రోన్ కొనుగోలు చేసి తద్వారా ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేస్తుండటం అభినందనీయం అన్నారు. డ్రోన్ ద్వారా పది నిమిషాల్లో ఎకరం పొలానికి మందు పిచికారి చేయొచ్చన్నారు. ఎకరానికి రూ.500 చార్జి వసూలు చేస్తున్నారని, మండల సమాఖ్య కేంద్రంలో సంప్రదించి డ్రోన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అనంతరం డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఎంపీపీ అశోక్ పటేల్, ఏఎంసీ చైర్మన్ మల్లికార్జున్, సర్పంచ్ శివానంద్‌అప్ప, బీఆర్ఎస్ నాయకులు రాజు, సిద్రాం పటేల్, హన్మండ్లు, రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు స్వరూప, ఏపీఎం నాగరాజు పాల్గొన్నారు.


డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్ షిందే


శనగ పంటపై మందు పిచికారి చేస్తున్న డ్రోన్

సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి



పెద్దకొడప్‌గల్: మహిళలు సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని ఎంపీపీ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులు ఆమె చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో రాణి, మహిళా గ్రామ పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో సూర్యకాంత్, సర్పంచ్ తిర్మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు


లింగంపల్లిలో గుర్తించిన బడి బయట పిల్లలు


మౌకాన్‌ఖేడ్ గ్రామంలో..

లింగంపేట: మండలంలోని లింగంపల్లి, బాయంపల్లి, నల్లమడుగు, లింగంపేట, పోతాయిపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం బడిబయట పిల్లలను అధికారులు గుర్తించారు. చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఐదుగురు చిన్నారులను బడిలో చేర్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో బడి బయట పిల్లలను గుర్తించేందుకు సర్వే చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు విజయ్‌కుమార్, సంజీవ్‌కుమార్, గంగాధర్, సంగాగౌడ్, సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: మండలంలోని మౌకాన్‌ఖేడ్ గ్రామ శివారులోని ఇటుకల బట్టీ వద్ద బడి బయట ఉన్న ముగ్గురిని గుర్తించినట్లు సీఆర్పీ మహేష్‌కుమార్ తెలిపారు. చిన్నారులను పాఠశాలలో చేర్పించేందుకు వారి తల్లిదండ్రులను ఒప్పించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ముజీబుద్దిన్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

- ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకోవాలి



సదాశివనగర్: ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని భూంపల్లి అంబారిశుని జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, జెడ్పీటీసీ నర్సింలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సర్పంచ్ లలితా బాయి పాల్గొన్నారు.

- **ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతం**

కామారెడ్డి రూరల్: కల్కినగర్ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం ఘనంగా నిర్వహించారు. బీజేపీ కామారెడ్డి నియోజకవర్గ పాలక్ సుహాసినిరెడ్డి పూజలు నిర్వహించారు. మహిళా మోర్చా నాయకులు బాలమణి, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మి, నాయకులు పోతరాజు వెంకటేశ్, నిట్టు రఘుపతి పాల్గొన్నారు.

- **సరస్వతి ఆలయంలో పూజలు**

కామారెడ్డి రూరల్: పట్టణ పరిధిలోని ఇల్చిపూర్ శివారులో కొలువుదీరిన శ్రీ సరస్వతి మాత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, ఫల పంచామృతంతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్ పటేల్, కోలాల సిద్దాగౌడ్, మహేష్, రాములు పాల్గొన్నారు.

- **9న గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం**

కామారెడ్డి రూరల్: లింగాపూర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 9న గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

క్లుప్తంగా

సాగు వివరాలు ఆన్‌లైన్ తప్పనిసరి

నిజాంసాగర్(జుక్కల్): యాసంగి పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని క్లస్టర్ ఏఈవో గ్రీష్మ సూచించారు. శుక్రవారం మండలంలోని సింగితం గ్రామ పంచాయతీలోని నర్సాపూర్‌లో సాగు చేసిన పంటలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట గున్కుల్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ సంగారెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రీస్కూల్ విద్య నేర్పించాలి



నిజాంసాగర్(జుక్కల్): అంగన్‌వాడి కేంద్రాల్లోని చిన్నారులకు ప్రీస్కూల్ విద్యను తప్పనిసరిగా నేర్పించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజేశ్వరి సూచించారు. శుక్రవారం మండలంలోని తున్కిపల్లి అంగన్‌వాడి కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట అంగన్‌వాడి టీచర్ పార్వతి తదితరులు ఉన్నారు.

మందులు పంపిణీ



లింగంపేట: మండల కేంద్రంలోని బాలాజీ హస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్తాపూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత, ఉపసర్పంచ్ లక్ష్మన్, వివేకానంద, వైద్యులు చంద్రమోహన్, అవినాష్, సిబ్బంది సత్యనారాయణ, ప్రభాకర్, సర్వేష్, పావని, సంగయ్య, శ్రీలత, సునిత, రాకేష్, సాయిలు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక



తాడ్వాయి: మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం తాడ్వాయిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏడీ సర్వారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏలేటి మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భీమ్మన్నగారి ధర్మారెడ్డి, కోశాధికారిగా ఏను గు మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పాటిమీది రవిందర్‌రెడ్డి. ముఖ్య సలహాదారులుగా నిమ్మల బాల్‌రెడ్డి, దర్పల్లి రాజిరెడ్డి, జంగం రాజిరెడ్డి ఎన్నికయ్యారు.

పాడి పశువులు పెంచితే లాభాలు



సదాశివనగర్: రైతులు పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని విజయ పాల డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తి మ్మోజివాడి, తుక్కోజివాడీ, లింగంపల్లి గ్రామా ల్లోని పాడి రైతు కుటుంబాలకు పెళ్లి కానుక కింద ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున నగదు అందజేశారు. పాడి వల్ల రైతులు అభివృద్ధి సాధించడానికి వీలుంటుందన్నారు. కార్యక్రమంలో బీఎంసీ సూప ర్ వైజర్ రమేశ్, సర్పంచులు పొన్న స్వప్న శంకర్, రాజమణి, సాయిలు, పాల కేంద్రం అధ్యక్షుడు రాజన్న, రాములు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

కామారెడ్డి రూరల్: టైలరింగ్‌లో శిక్షణ పొందిన మండలంలోని క్యాసంపల్లికి చెందిన పలువురి మహిళలకు సర్టిపికెట్లు అందజేశారు. అక్షయ ఇన్‌స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భూపాల్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ శిక్షణ పొందినవారికి రుణ సౌకర్యం కలిస్తామని తెలిపారు. శిక్షణ పొందిన వారికి టైలరింగ్ టీచర్‌గా అవకాశం కల్పిస్తూ నెలకు రూ. 10 వేలు వేతనం ఇస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సందిరి మంజుల, ఎంపీటీసీ కోరంద భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వైద్య బృందం తనిఖీ

ఎల్లారెడ్డి: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉప్పునూతల ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన వైద్య బృందం శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ మణిప్రకాష్, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ తదితరులు ఉన్నారు.



సంక్షిప్తం

తొలిమెట్టుతో విద్యార్థుల్లో మేధాశక్తి

రాజంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఎంపీపీ లింగాల స్వరూప అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మేళాను ఆమె ప్రారంభించారు. విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందించేందుకు తొలిమెట్టు ఉపయోగపడుతుందని ఎంఈవో రామస్వామి పేర్కొన్నారు.

కిషోర బాలికలకు అవగాహన

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉమెన్ ఆర్గనైజేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ అధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. సంస్థ మానిటరింగ్ కో ఆర్డినేటర్ ఎం.రమేష్, ప్రశాంతి పాల్గొన్నారు.

12 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి

పెద్దకొడప్‌గల్: విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాన్ని అరికట్టి 12 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని శుక్రవారం మండల రైతులు ట్రాన్స్‌కో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గాంధారి: రోడ్డు విస్తరణ పనుల దృష్ట్యా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ రెడ్డి తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఉచిత కంటి పరీక్షలు

పిట్లం: ప్రభుత్వ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 70 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమణ గౌడ్ పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో టోర్నమెంట్

పిట్లం: యూత్ డే సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నట్లు ఏఎస్సై లింబాద్రి తెలిపారు. క్రీడల్లో పాల్గొనాలనుకునేవారు పిట్లం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి టౌన్: కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యం తగదని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు. నాయకులు సత్యం, బాబాయ్, యాదమ్మ, కల్పన, సునంద, సంతోషిని, లక్ష్మి, శ్రీలత పాల్గొన్నారు.

ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలి

నాగిరెడ్డిపేట: ఇంటి పన్ను వసూలును వేగవంతం చేయాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ సిబ్బందికి సూచించారు.

క్రీడాప్రాంగణం ప్రారంభం

నాగిరెడ్డిపేట: మండలంలోని జప్తిజాన్కంపల్లిలో ఎంపీపీ రాజ్‌దాస్, జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి సర్పంచ్ సాయిలు క్రీడాప్రాంగణాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, హెచ్ఎం జయరాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఏఫ్ఏ రాములు పాల్గొన్నారు.

గాంధారి: మండలంలోని తిప్పారం, తిప్పారం తండా, సర్వాపూర్ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఎంపీడీవో సతీష్, గిర్దావర్ నరసింహారెడ్డి పరిశీలించారు.

ఘనంగా గ్యార్మీ పండుగ

ఎల్లారెడ్డి: గ్యార్మీ పండగను శుక్రవారం పట్టణంలో లారీ ఓనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఫిజియోథెరపితో సత్ఫలితాలు

పిట్లం: భవిత సెంటర్‌లో మండల విద్యాధికారి దేవిసింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగ విద్యార్థుల కోసం ఫిజియోథెరపి క్యాంప్ ఏర్పాటు చేశారు. డాక్టర్ విశాలాక్షి పలువురి విద్యార్థులకు ఫిజియోథెరపి చేశారు.

సాగు వివరాల నమోదు

ఎల్లారెడ్డి: మండలంలోని సోమర్యాగడి తండాలో పంట సాగు వివరాలను తెలుసుకొని వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఏఈవో ముఖీద్ తెలిపారు.

హెల్మెట్ ధరించాలి

పెద్దకొడప్‌గల్: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని ఏఎస్సై రాములు సూచించారు. మండలంలోని బేగంపూర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. వాహన లైసెన్స్, ఆర్సీ తదితర ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు.

18లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి

బాన్సువాడ రూరల్: డిగ్రీ పరీక్ష ఫీజును ఈ నెల 18లోగా చెల్లించాలని బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ స్టడీసెంటర్ కోఆర్డినేటర్ డా.గంగాధర్ తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరగాలి

ఎల్లారెడ్డి: ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు జరిగేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని మంత్రి హరీష్‌రావు ఏఎన్ఎం, ఆశావర్కర్లకు సూచించారు. శుక్రవారం టెలికాన్ఫరెన్సులో మంత్రి మాట్లాడారు. సమావేశంలో మత్తమాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరత్, సిబ్బంది పాల్గొన్నారు.